manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి

MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

83414 67971

సంపుటి : 02 , సంచిక : 363 , గురువారం 30 జులై -07-2026 , పేజీలు : 4, వెల : రూ 2, పబ్లిషర్స్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

Published from : Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur ,Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem,

తెలంగాణలోని బొగత జలపాతం
ఉగ్రరూపం.. సందర్శన నిలిపివేత



వాయుగుండం ప్రభావంతో ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు

ఉద్ధృతంగా ప్రవహిస్తున్న బొగత జలపాతం

పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టిన అధికారులు

వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణలోని ఉత్తర జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో ములుగు జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న కుండపోత వర్షాలకు ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బొగత జలపాతం ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గత 10 గంటలుగా అటవీ ప్రాంతంలో వర్షం



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై కేసును మూసేసిన సుప్రీంకోర్టు

బొగ్గు గనుల కేటాయింపుల కేసులో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ఉన్న క్రిమినల్ కేసును, సమన్ల ఉత్తర్వును సుప్రీంకోర్టు రద్దు చేసింది. ప్రత్యేక కోర్టు గతంలో జారీ చేసిన సమన్ల ఉత్తర్వులను కొట్టివేస్తూ కేసును శాశ్వతంగా క్లోజ్ చేసింది.

ఢిల్లీ, జులై 29: బొగ్గు గనుల కేటాయింపు కేసులో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ఉన్న క్రిమినల్ కేసును, ఆయనకు జారీ చేసిన సమన్ల ఉత్తర్వును దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రద్దు చేసింది. ప్రత్యేక కోర్టు గతంలో జారీ చేసిన సమన్ల ఉత్తర్వులను కొట్టివేస్తూ కేసును శాశ్వతంగా క్లోజ్ చేసింది.చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌తో పాటు ఇతరులకు విచారణ సంస్థ క్లీన్ చిట్ ఇస్తూ సమర్పించిన క్లోజర్ నివేదికలను సుప్రీంకోర్టు ఆమోదించింది. సీబీఐ దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టులను తోసిపుచ్చి, ట్రయల్ కోర్టు మన్మోహన్ సింగ్‌కు సమన్లు జారీ చేయాల్సిన అవసరం లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది.'విచారణ సంస్థల నివేదికల స్వీకరణపై ఈ కోర్టు గతంలో వెలువరించిన మార్గదర్శకాల ఆధారంగా చూస్తే, సీబీఐ అందించిన క్లోజర్ రిపోర్టులను తోసిపుచ్చి స్పెషల్ జడ్జి కేసును విచారణకు స్వీకరించడానికి ఎటువంటి బలమైన కారణం కనిపించడం లేదు. అందుకే మేము ఈ అప్పీల్‌ను అనుమతిస్తూ కేసును క్లోజ్ చేస్తున్నాం' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.కేసు నేపథ్యం (2005 తలబిరా-×× బొగ్గు గని కేటాయింపు) 2005లో ఒడిశాలోని తలబిరా-×× (ఖ్రుశ్రీఖఎఱతీఖి-××) బొగ్గు బ్లాక్ కేటాయింపుల వ్యవహారంలో అక్రమాలు జరిగాయంటూ

రూ.కోటి రివార్డు ఉన్న
మావోయిస్టు అగ్ర నేత మిసిర్ బేస్రా అరెస్ట్



అదుపులోకి మరో ఇద్దరు కీలక మావోయిస్టు నేతలు

ఝార్ఖండ్-సీఆర్‌పీఎఫ్-కోబ్రా సంయుక్త ఆపరేషన్

లొంగిపోయిన కేడర్ సమాచారంతో ఆపరేషన్

150కు పైగా కేసులున్న పాలిట్‌బ్యూరో సభ్యుడు బేస్రా

దేశంలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేతల్లో ఒకరిగా గుర్తింపు పొందిన సీపీఐ (మావోయిస్టు) పొలిట్‌బ్యూరో సభ్యుడు మిసిర్ బేస్రా ఎట్టకేలకు భద్రతా బలగాలకు చిక్కాడు. ఆయన తలపై రూ.1 కోటి రివార్డు ఉండడం గమనార్హం. ఝార్ఖండ్‌లో జరిగిన సంయుక్త ఆపరేషన్‌లో ఆయనతో పాటు మరో ఇద్దరు కీలక మావోయిస్టు

'సర్' ప్రక్రియను వేగవంతం చేయాలి: భట్టి విక్రమార్క



ఢిల్లీ, జులై 29 ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియను కాంగ్రెస్ బీఎల్ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (దీఘ్ఘ్ఘ్ఱ ఎఱనతీఖిఎఖితీఖి) ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్ఏలు(దీఘా) బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

'సర్'పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏ(దీఘా)లను నియమించినట్లు చెప్పారు. 50 నుంచి 60 శాతం ఈ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో వందశాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి 'సర్' ప్రక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ




తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

తెలంగాణలోని కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఊరట కల్పించింది. కేంద్ర పర్యావరణ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండాన్ని రద్దు చేసినప్పటికీ.. ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులు చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది.

హైదరాబాద్, జులై 29: తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండం(ఘావీ)ను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన

రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది: కవిత



సింగరేణికే బొగ్గు బ్లాకులు కేటాయించాలనే విన్నపాలను పట్టించుకోవడం లేదన్న కవిత

టీఎస్ జెన్‌కోను రంగంలోకి దింపడం వెనుక మర్మం ఏమిటని ప్రశ్న

ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు డ్రామా ఆడుతున్నారని విమర్శ

ఒక అధికారికి ఒకే ప్రభుత్వ వాహనం.. కేంద్రం కొత్త ఆదేశాలు



అదనపు బాధ్యతలున్నా రెండో కారు ఇవ్వొద్దని స్పష్టీకరణ

ప్రభుత్వ వనరుల దుర్వినియోగం, వృథా ఖర్చులను అరికట్టడమే లక్ష్యం

పీఎస్‌యూల వాహనాలను సొంత పనులకు వాడొద్దని అధికారులకు సూచన

వినియోగంలో లేని వాహనాలను సురక్షితంగా ఉంచాలని శాఖలకు ఆదేశం

మణి సాక్షి
MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై కేసును మూసేసిన సుప్రీంకోర్టు

ఢిల్లీ, జులై 29: బొగ్గు గనుల కేటాయింపు కేసులో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ఉన్న క్రిమినల్ కేసును, ఆయనకు జారీ చేసిన సమన్ల ఉత్తర్వును దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రద్దు చేసింది. ప్రత్యేక కోర్టు గతంలో జారీ చేసిన సమన్ల ఉత్తర్వులను కొట్టివేస్తూ కేసును శాశ్వతంగా క్లోజ్ చేసింది.చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌తో పాటు ఇతరులకు విచారణ సంస్థ క్లీన్ చిట్ ఇస్తూ సమర్పించిన క్లోజర్ నివేదికలను సుప్రీంకోర్టు ఆమోదించింది. సీబీఐ దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టులను తోసిపుచ్చి, ట్రయల్ కోర్టు మన్మోహన్ సింగ్‌కు సమన్లు జారీ చేయాల్సిన అవసరం లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది.'విచారణ సంస్థల నివేదికల స్వీకరణపై ఈ కోర్టు గతంలో వెలువరించిన మార్గదర్శకాల ఆధారంగా చూస్తే, సీబీఐ అందించిన క్లోజర్ రిపోర్టులను తోసిపుచ్చి స్పెషల్ జడ్జి కేసును విచారణకు స్వీకరించడానికి ఎటువంటి బలమైన కారణం కనిపించడం లేదు. అందుకే మేము ఈ అప్పీల్‌ను అనుమతిస్తూ కేసును క్లోజ్ చేస్తున్నాం' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.కేసు నేపథ్యం (2005 తలబిరా-×× బొగ్గు గని కేటాయింపు) 2005లో ఒడిశాలోని తలబిరా-×× (ఖ్రశ్రీఖఎఅతీఖ-××) బొగ్గు బ్లాక్ కేటాయింపుల వ్యవహారంలో అక్రమాలు జరిగాయంటూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార మంగళం బిర్లా, మాజీ బొగ్గు శాఖ కార్యదర్శి పి.సి. పరాఖ్‌లతో పాటు మరొక ముగ్గురిని నిందితులుగా పేర్కొంటూ నాటి ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. అయితే, ఈ ఆదేశాలపై సుప్రీంకోర్టు వెంటనే జోక్యం చేసుకుని సమన్లపై స్టే విధించింది. ప్రధానమంత్రిగా, పబ్లిక్ సర్వెంట్‌గా నిర్ణయం తీసుకున్నందున చట్టపరమైన అనుమతి లేకుండా ప్రాసిక్యూట్ చేయడం సరికాదంది. కాగా, ఈ కేటాయింపుల ప్రక్రియలో ఎలాంటి నేరపూరిత ఉద్దేశం లేదని మన్మోహన్ సింగ్ ఆనాడే సుప్రీంకోర్టులో స్పష్టం చేశారు. ఇక, సుదీర్ఘ కాలం సాగిన ఈ విచారణలో సీబీఐ రెండుసార్లు దాఖలు చేసిన క్లోజర్ నివేదికలను ఆమోదిస్తూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పడంతో, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ఉన్న ప్రధాన ఆరోపణలు తొలగిపోయినట్లయింది.

ఒక అధికారికి ఒకే ప్రభుత్వ వాహనం.. కేంద్రం కొత్త ఆదేశాలు

ప్రభుత్వ వనరుల దుర్వినియోగం, వృథా ఖర్చులకు కళ్లెం వేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై అర్హులైన ఒక అధికారికి ఒకే ప్రభుత్వ వాహనాన్ని కేటాయించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని వ్యయ విభాగం 'ఒక అధికారికి-ఒకే కారు' విధానాన్ని అమల్లోకి తెస్తూ అధికారిక మెమొరాండం జారీ చేసింది. ప్రభుత్వ వాహనాలను కేవలం అధికారిక ప్రయోజనాల కోసమే వినియోగించేలా చూడటమే ఈ చర్య ముఖ్య ఉద్దేశం.కొత్త నిబంధనల ప్రకారం, ఇప్పటికే ప్రభుత్వ వాహన సదుపాయం పొందుతున్న అధికారికి.. వేరే మంత్రిత్వ శాఖ, ప్రభుత్వ రంగ సంస్థ లేదా ఇతర స్వయంప్రతిపత్తి సంస్థల్లో అదనపు బాధ్యతలు అప్పగించినప్పటికీ, రెండో వాహనాన్ని కేటాయించకూడదని స్పష్టం చేసింది. సదరు అధికారి తన వద్ద ఉన్న వాహనాన్నే ఆ అదనపు బాధ్యతల నిర్వర్తనకు కూడా ఉపయోగించుకోవాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులు ఇవ్వొద్దని అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాలను ఆదేశించింది.కవలం వాహనాల సంఖ్యకే ఈ నిబంధనలు పరిమితం కాలేదు. ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయంప్రతిపత్తి లేదా పాక్షిక-ప్రభుత్వ సంస్థలకు చెందిన వాహనాలను కేంద్ర ప్రభుత్వ అధికారులు వినియోగించడాన్ని కూడా నిషేధించింది. అయితే, అధీకృత అధికారిక పర్యటనలు లేదా విధుల్లో భాగంగా ప్రయాణించేటప్పుడు మాత్రం మినహాయింపు ఇచ్చింది.ఈ చర్యల ప్రధాన ఉద్దేశం పరిపాలనా సామర్థ్యాన్ని పెంచడం, వనరుల దుర్వినియోగాన్ని అరికట్టడం, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణను మెరుగుపరచడమని ప్రభుత్వం తెలిపింది. వినియోగంలో లేని లేదా మిగులుగా ఉన్న వాహనాలను అనధికారిక పనులకు వాడకుండా వాటిని సురక్షితంగా భద్రపరచాలని కూడా శాఖలకు సూచించింది. పన్ను చెల్లింపుదారుల సొమ్మును బాధ్యతాయుతంగా ఖర్చు చేయడమే తమ లక్ష్యమని పేర్కొంది.2022 సెప్టెంబర్‌లో ప్రభుత్వ వాహనాల వినియోగంపై జారీ చేసిన సమగ్ర మార్గదర్శకాలకు అనుబంధంగా ఈ తాజా ఆదేశాలు వచ్చాయి. ఆర్థిక క్రమశిక్షణను బలోపేతం చేయడంలో భాగంగా ఈ సవరించిన నిబంధనలను కఠినంగా పాటించాలని అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలను వ్యయ విభాగం ఆదేశించింది.

తెలంగాణలోని బొగత జలపాతం ఉగ్రరూపం.. సందర్శన నిలిపివేత

వాయుగుండం ప్రభావంతో ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్న బొగత జలపాతంపర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టిన అధికారులు వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణలోని ఉత్తర జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో ములుగు జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న కుండపోత వర్షాలకు ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బొగత జలపాతం ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గత 10 గంటలుగా అటవీ ప్రాంతంలో వర్షం నిరంతరాయంగా కురుస్తుండటంతో ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరి జలపాతం ఉగ్రరూపం దాల్చింది.ఈ పరిస్థితుల నేపథ్యంలో, పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి వద్ద ఉన్న బొగత జలపాతం సందర్శనను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.వరద ఉద్ధృతికి రాళ్లు జారే ప్రమాదం ఉండటంతో పాటు ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశమున్నందున పర్యాటకులు ఎవరూ జలపాతం వైపు రావొద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జలపాత పరిసర ప్రాంతాల్లో భద్రతను పెంచినట్లు తెలిపారు. వరద తగ్గి పరిస్థితి అదుపులోకి వచ్చేవరకు పర్యాటకులు పోలీసులు, అటవీ శాఖ అధికారుల ఆదేశాలను పాటించాలని సూచించారు.

'సర్' ప్రక్రియను వేగవంతం చేయాలి: భట్టి విక్రమార్క

ఢిల్లీ, జులై 29 ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియను కాంగ్రెస్ బీఎల్ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (దీవ్ఘ్ఖఅ ఎఱఎతీఖుఖతీఖ్ఫి) ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్ఏలు(దీూూ) బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

'సర్'పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏ(దీూూ)లను నియమించినట్లు చెప్పారు. 50 నుంచి 60 శాతం ఈ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో వందశాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి 'సర్' ప్రక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.ఢిల్లీలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం..కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు (బుధవారం) జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడబ్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహా, వంశీ చంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో 'సర్' ప్రక్రియ, పార్టీ - ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు చేరువ చేసే కార్యాచరణపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

రూ.కోటి రివార్డు ఉన్న మావోయిస్టు అగ్ర నేత మిసిర్ బేస్రా అరెస్ట్

అదుపులోకి మరో ఇద్దరు కీలక మావోయిస్టు నేతలు ఝార్ఖండ్-సీఆర్‌పీఎఫ్-కోబ్రా సంయుక్త ఆపరేషన్ లొంగిపోయిన కేడర్ సమాచారంతో ఆపరేషన్ 150కు పైగా కేసులున్న పొలిట్‌బ్యూరో సభ్యుడు బేస్రాదేశంలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేతల్లో ఒకరిగా గుర్తింపు పొందిన సీపీఐ (మావోయిస్టు) పొలిట్‌బ్యూరో సభ్యుడు మిసిర్ బేస్రా ఎట్టకేలకు భద్రతా బలగాలకు చిక్కాడు. ఆయన తలపై రూ.1 కోటి రివార్డు ఉండడం గమనార్హం. ఝార్ఖండ్‌లో జరిగిన సంయుక్త ఆపరేషన్‌లో ఆయనతో పాటు మరో ఇద్దరు కీలక మావోయిస్టు నాయకులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. మావోయిస్టు వ్యతిరేక పోరులో ఇది అత్యంత కీలక విజయాల్లో ఒకటిగా భద్రతా సంస్థలు భావిస్తున్నాయి.అధికారుల వివరాల ప్రకారం.. మంగళవారం అర్ధరాత్రి ఝార్ఖండ్ పోలీసులు, కేంద్ర రిజర్వ్ పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్), కోబ్రా బెటాలియన్ సంయుక్తంగా ధన్‌బాద్, గిరిడిహ్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టాయి. మిసిర్ బేస్రా సంచారంపై అందిన నిఘా సమాచారంతో ఉచ్చు వేసిన బలగాలు ఆయన్ను అదుపులోకి తీసుకున్నాయి. ఈ ఆపరేషన్‌లో మావోయిస్టు రీజినల్ కమిటీ సభ్యులు మెహనత్ అలియాస్ మొచ్చు, విభీషణ్ ముర్ము, గౌరవ్ అలియాస్ సౌరభ్‌లను కూడా అరెస్ట్ చేశారు. వీరిద్దరి తలపై చెరో రూ.15 లక్షల రివార్డు ఉంది.ఈ ముగ్గురితో పాటు మరో ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. వారికి మావోయిస్టు సంస్థతో ఉన్న సంబంధాలపై విచారణ కొనసాగుతోంది. అరెస్టయిన నేతల నుంచి సంస్థ కార్యకలాపాలు, ఆయుధాల నిల్వలు, నిధుల సమీకరణ మార్గాలు, వ్యూహాలు, కీలక అనుచరులపై సమాచారం సేకరించే ప్రయత్నం చేస్తున్నట్లు భద్రతా వర్గాలు తెలిపాయి.ఈ అరెస్టులకు ముందు రాంచీలో మంగళవారం 16 మంది మావోయిస్టు కేడర్ సభ్యులు అధికారుల ఎదుట లొంగిపోయారు. వారిలో మిసిర్ బేస్రాకు అత్యంత సన్నిహిత అంగరక్షకుడిగా పనిచేసిన దేవన్ ముర్ము అలియాస్ శనిచర్వా కూడా ఉన్నాడు. అతడి నుంచి లభించిన కీలక సమాచారమే ఈ ఆపరేషన్‌కు దారితీసినట్లు అధికారులు వెల్లడించారు. ఆ సమాచారంతో పక్కా ప్రణాళిక రూపొందించి మిసిర్ బేస్రాను పట్టుకున్నట్లు చెప్పారు.ఝార్ఖండ్‌లోని గిరిడిహ్ జిల్లా పిర్తాండ్ ప్రాంతానికి చెందిన మిసిర్ బేస్రా దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం మావోయిస్టు ఉద్యమంలో చేరాడు. భాస్కర్, సునిర్మల్, సాగర్ పేర్లతో కూడా ఆయన గుర్తింపు పొందాడు. క్రమంగా సీపీఐ (మావోయిస్టు) అత్యున్నత నిర్ణయాత్మక విభాగమైన పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎదిగాడు. ఝార్ఖండ్, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లలో హత్యలు, భద్రతా బలగాలపై దాడులు, ఐఈడీ పేలుళ్లు, వసూళ్ల సహా 150కుపైగా కేసులు ఆయనపై నమోదైనట్లు సమాచారం.

2007లో ఖుంటీ పోలీసులు మిసిర్ బేస్రాను అరెస్ట్ చేసినా, 2009లో బిహార్‌లోని లఖిసరాయ్ కోర్టు సముదాయంపై మావోయిస్టులు దాడి చేసిన సమయంలో ఆయన పోలీసుల అదుపు నుంచి తప్పించుకున్నాడు. అప్పటి నుంచి దాదాపు రెండు దశాబ్దాలుగా భద్రతా బలగాలకు చిక్కకుండా తప్పించుకుంటూ వచ్చాడు.

ఘనంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల నారాయణగూడ జోన్ ఫ్రెషర్స్ పార్టీ -- 2026

విద్యార్థుల్లో నూతన ఉత్సాహం నింపిన వేడుకలు... ముఖ్య అతిథుల ప్రశంసలు అందుకున్న నిర్వాహకుడు డీన్ శివకుమార్...

హైదరాబాద్, (మణి సాక్షి) న్యూస్ జూలై 30:

శ్రీ చైతన్య విద్యాసంస్థల నారాయణగూడ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ -- 2026 వేడుకలు ఆర్టీసీ కళాభవన్‌లో అత్యంత వైభవంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి. నూతన విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి కళాశాల జీవితానికి చిరస్మరణీయమైన ఆరంభంగా నిలిచింది.

ఈ కార్యక్రమానికి హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వైభవ్ గైక్వాడ్ ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజారావు శ్రీ చైతన్య విద్యాసంస్థల నేషనల్ నీట్ కోఆర్డినేటర్ ఉ ఎగ్జిక్యూటివ్ డీన్ వి. కుమార్‌లిలి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక సందేశాలు అందించారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, కృషి, అంకితభావంతో ముందుకు సాగాలని, విద్యతో పాటు మంచి వ్యక్తిత్వం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని ముఖ్య అతిథుల సూచించారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి తన కుటుంబానికి, సమాజానికి, దేశానికి గర్వకారణం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలను శ్రీ చైతన్య విద్యాసంస్థల నిర్వాహకుడు డీన్ శివకుమార్ అత్యంత ప్రణాళికాబద్ధంగా, క్రమశిక్షణతో నిర్వహించిన తీరు అందరి ప్రశంసలను అందుకుంది. కార్యక్రమంలోని ప్రతి అంశాన్ని సమర్థవంతంగా సమన్వయం చేసి విద్యార్థులకు మరపురాని అనుభూతిని కలిగించినందుకు ముఖ్య అతిథులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రిన్సిపాల్స్ డా. ఎస్. రవీందర్ రెడ్డి, కృష్ణ మాధవరావు, మూర్తి, జే. రవి, ప్రవీణ్ కుమార్, శరత్ బాబు, అన్నపూర్ణ రెడ్డి, వర్ధిని, సరస్వతివిశేష కృషి చేశారు. వారి అంకితభావం, సమన్వయం, నిరంతర పర్యవేక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించాయి.అలాగే అన్ని క్యాంపస్‌ల ఇన్‌చార్జ్ సైదులు అందించిన సహకారం కార్యక్రమ నిర్వహణను మరింత విజయవంతం చేసింది. అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, నిర్వాహక బృందం సమిష్టి కృషితో ఈ వేడుకలు విజయవంతంగా పూర్తయ్యాయి.విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, సంగీత విభావరి, వినోదాత్మక అంశాలు సభకు వచ్చిన ప్రతి ఒక్కరిని అలరించాయి. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగగా, విద్యార్థులు ఆనందంగా పాల్గొని ఈ వేడుకలను ఆస్వాదించారు.ఈ కార్యక్రమం ముగింపులో ముఖ్య అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు దీన్ శివకుమార్‌తో పాటు కార్యక్రమ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతూ, స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తూ నిర్వహించిన ఈ ఫ్రెషర్స్ పార్టీ శ్రీ చైతన్య విద్యాసంస్థల నారాయణగూడ జోన్ చరిత్రలో చిరస్మరణీయమైన వేడుకగా నిలిచింది.






తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

హైదరాబాద్, జులై 29: తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండం(ఞవీ)ను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది.

అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తైన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది: కవిత


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిల తీరు వల్ల తెలంగాణకే గర్వకారణమైన సింగరేణి సంస్థ తన అస్తిత్వాన్ని, ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాకులను కేటాయించాలన్న విజ్ఞప్తులను పట్టించుకోకుండా... మణుగూరు పీకేఓసీపీ (ఖ్రుూజూ) బొగ్గు బ్లాక్ వేలం నిర్వహించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆమె ఆరోపించారు.సింగరేణి నేరుగా వేలంలో పాల్గొంటుందని పైకి ప్రకటించిన ప్రభుత్వం, తెరవెనుక మాత్రం టీఎస్ జెన్‌కోను పోటీలోకి తెచ్చేలా కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తోందని కవిత మండిపడ్డారు. బొగ్గు తవ్వకాల్లో శతాబ్దాల అనుభవం, ప్రావీణ్యం ఉన్న సింగరేణి సంస్థకు పోటీగా.. ఎలాంటి అనుభవం లేని టీఎస్ జెన్‌కోను రేసులోకి దింపడం వెనుక ఉన్న మర్మమేమిటో రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.జెన్‌కో ద్వారా బొగ్గు బ్లాకులను దక్కించుకుని, ఆ తర్వాత అనుభవం లేదనే నెపంతో వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ఈ ముసుగు డ్రామా ఆడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. సింగరేణి భవిష్యత్తు, అభివృద్ధిపై కిషన్ రెడ్డికి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే, వేలం ప్రక్రియతో సంబంధం లేకుండా నేరుగా కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ వేలం పోటీ నుంచి టీఎస్ జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం తప్పించాలని డిమాండ్ చేశారు.



మణి సాక్షి
MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక


అత్యవసర సమయంలో ఇంద్ర నగర్ బ్లడ్ డోనర్స్ సభ్యుడి రక్తదానం....

మెట్ పల్లి (మణి సాక్షి) న్యూస్ జూలై 30:



మెట్ పల్లి పట్టణంలోని కేశవ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లావణ్య (వేములకుర్తి గ్రామం) అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరం అని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతు ఇంద్ర నగర్ బ్లడ్ డోనర్స్ భాను చందర్ ని, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ని సంప్రదించగా సామాజిక సేవకుడు, మహావీర్ డాక్యూమెంట్ రైటర్ యజమాని గోరుమంతుల అరవింద్ కి సమాచారం తెలుపగ అరవింద్ వెంటనే స్పందించి రక్తదానం చేశారు.అత్యవసర సమాయంలో ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్న ఇంద్ర నగర్ బ్లడ్ డోనర్స్ సభ్యులను రక్తదానం చేసిన గోరుమంతుల అరవింద్ ని పలువురు అభినందించారు.

గురువులను సన్మానించిన భాజపా ఎండోమెంట్ జిల్లా ధార్మిక కమిటీ కన్వీనర్ మాడవేణి నరేష్ దంపతులు...



జగిత్యాల జిల్లా కార్యదర్శి సుధావేని మహేష్, కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శిలు మ్యకల గణేష్, గందే నవీన్, చెట్లపెల్లి సాగర్ యువ మోర్చా అధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి, ఐటీ సెల్ ఇంచార్జీ రాగంశెట్టి సాయి కృష్ణ ఉరుమల్ల బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల ఆర్సి ఇంచార్జ్ (మణి సాక్షి)న్యూస్ జులై 30:గురు పౌర్ణమి సందర్భంగా జగిత్యాల జిల్లా ఎండోమెంట్ ధార్మిక కన్వీనర్ మాడవేణి నరేష్ దంపతులు గురువులను ఉపాధ్యాయులను వైద్యులను బుధవారం గురు పౌర్ణమి సందర్భంగా ఘనంగా సన్మానించారు. కోరుట్ల పట్టణంలోని ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాళ్ళు
సురేఖ, పద్మశ్రీ,, కవిత, జ్యోతి, శ్రీ వాణి, రిటర్మెంట్ అధికారులు గంగాధర్, రుద్ర సుధాకర్, రాజగంగాధర్, శ్రీనివాసమూర్తి, బాజోజి శ్రీనివాస్, డాక్టర్స్ స్వీతీ అనుపురావు, అనురాధ, జోష్ణ, విజయశ్రీ శృతి, ప్రియాంక, గీతా, అనురాధ, శ్రీలత, సునీత కు బిజెపి జిల్లా ఎండోమెంట్ ధార్మిక సెల్ కన్వీనర్ మాడవేణి నరేష్ ఆధ్వర్యంలో గురువులకు సన్మానించారు. భారతీయ జనతా పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు
పూర్ణిమ చౌదరి, మాడవేణి స్వప్న, నీలి గాయత్రి జగిత్యాల జిల్లా కో కన్వీనర్ అల్లుకోరు గోపికృష్ణ,

సార్ ప్రక్రియ లో భాగంగా బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లతో రెవెన్యూ డివిజనల్ అధికారి దివాకర్ రెడ్డి. ప్రత్యేక సమావేశం...

కోరుట్ల ఆర్చి ఇంచార్జ్ (మణి సాక్షి) న్యూస్ జూలై 30:



ఇబ్రహీంపట్నం,నాయబ్ తహసిల్దార్, ఎం డి. ఫారుఖ్. నాయకులు కార్యకర్తలు పార్టి ప్రతినిధులు పాల్గొన్నారు.

సార్ ప్రక్రియ లో భాగంగా బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లతో రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది
ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా బుధవారం రెవెన్యూ డివిజనల్ అధికారి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.
కోరుట్ల నియోజక వర్గ స్థాయి గుర్తింపు పొందిన నాయకులు పార్టి ప్రతినిధులు (ప్రత్యేక సమగ్ర సవరణ) సార్ ప్రక్రియ లో భాగంగా బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లతో సమావేశం .సంబంధిత పోలింగ్ స్టేషన్ లలో మరణించిన వారు, డబుల్ ఓటర్లు వలస వెళ్ళిన వారిని వసూలు చేయలేనిదిగా గుర్తించడానికి కారణం గుర్తించి ద్వారా తొలగించుటకు ఇంకా మిగిలిపోయిన ఓటర్ల ను ఎన్యుమరేషన్ ఫామ్స్ పూర్తి చేసి 100% పూర్తి చేయగలరని సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఎల్. దివాకర్ రెడ్డి, ఓటర్ నమోద్ అధికారి, కోరుట్ల,తహసిల్దార్ సిహెచ్ . కృష్ణ చైతన్య మెట్ పల్లి, తహసిల్దార్ రాంచందర్. మల్లాపూర్,నాయబ్ తహసిల్దార్ ప్రసాద్.

గ్లోబల్ టైగర్ డే చిత్రలేఖనంలో ప్రతిభ చాటిన శ్రీ చైతన్య-ఎ5 అనే విద్యార్థి మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా తృతీయ బహుమతిని అందుకున్న విద్యార్థి...

కోరుట్ల ఆర్ సి ఇంచార్జ్ (మణి సాక్షి) న్యూస్ జూలై 30:



పాఠశాల ప్రిన్సిపాల్ నాగమణి అకడమిక్ డీన్ గోవింద్,ఓరియంటేషన్ ఇన్చార్జెస్, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించడం ఉపాధ్యాయిని జరిగింది.

గ్లోబల్ టైగర్ డే చిత్రలేఖనంలో ప్రతిభ చాటిన శ్రీ చైతన్య-ఎ5 విద్యార్థి తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో గ్లోబల్ టైగర్ డే సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో గార్డియన్ ఆఫ్ ద ఎకోసిస్టం అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో శ్రీ చైతన్య ఖ-5 శాఖకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఎం.మనీష్ తృతీయ బహుమతిని అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యావరణఅటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
తెలంగాణ సి సి ఎఫ్. వినయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ అకాడమీ డైరెక్టర్ ప్రియాంక వర్గీస్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి కొండా సురేఖమాట్లాడుతూ ,పర్యావరణం దాని ఆవశ్యకత మీద పలు సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి కొంపల్లి జోన్ శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం శ్రీనివాస రావు,విద్యార్థిన తల్లిదండ్రులు,అకడమిక్ కో-ఆర్డినేటర్ శ్రీకాంత్,

ఆరోరా జూనియర్ కళాశాలలో గోరింటాకు సంబరాలు....

మెట్ పల్లి (మణి సాక్షి) న్యూస్ జూలై 30:

ఆరోరా జూనియర్ కళాశాలలో గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆషాడ మాసం విశిష్టతను, గోరింటాకు సంప్రదాయ ప్రాముఖ్యతను వివరించారు. మన సంస్కృతి సంప్రదాయా -లను భావితరాలను చేరవేయాలని పిలుపునిచ్చారు. గురు పౌర్ణమి రోజు పురస్కరించుకొని గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాడెంట్ లు రాజేంధర్, రవి, రఘుపతి సార్లు, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.





భారీ వర్షంతోనిండిన చెరువులు, కుంటలు, వాగులు, వంకలు. నీటమునిగిన పంట పొలాలు,

రహదారులపై బారీగా వరద నీరు.


ఇండ్లలోకి చేరిన నీళ్లు. ఇబ్బంది పడుతున్న ప్రజలు....

వెల్గటూర్,(మణి సాక్షి), న్యూస్ జులై 30:

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లో మంగళవారం రాత్రి నుండి ఎడతేరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి చెరువులు, కుంటలు, వాగులు,వంకలు వరదతో పొంగి పొర్లుతున్నాయి.వర్షాకాలం ప్రారంభం నుండి కనీస వర్షాపాతం కూడా నమోదు కాకపోగా ఎల్ నినో ప్రభావంతో ఈయేడు వర్షాలు కురిసే పరిస్థితిలేదని చెప్పడంతో ఆందోళన లో ఉన్న రైతులకు రాత్రి నుండి కురుస్తున్నవర్షంభారీఊరటనిచ్చింది.కొంత మంది రైతులు వేసిన వరి నాట్లు వరదలో మునగడంతో ఆవేదనకు లోనైనప్పటికీ సాగునీటి సమస్య తీరడంతో ఆనందం వ్యక్తం చేశారు. పరిస్థితి వెల్గటూర్ లో 16 సెంటిమీటర్ల వర్షం కురిసినట్లు అధికారులు ప్రకటించారు. రాత్రిపూట కురిసిన వర్షానికి మండలంలోని స్థంభంపల్లి పెద్ద చెరువులోకి బారీగా వరదచేరి నిండు కుండలామారింది,పలు గ్రామ చెరువులు,కుంటలు, వెల్గటూర్ పెద్దవాగు పొంగి పొర్లింది.ఏకదాటిగా కురిసిన వర్షంతో గ్రామాల్లోని రోడ్లన్నీ జలమయమై రాంనూర్ తో పాటు లోతట్టు ప్రాంతాల్లోని నివాస గృహా ల్లోకి వరద నీరు చేరి ఇంట్లో వస్తు సామాగ్రి తడిసి పలుకాలనీవాసులు ఇబ్బంది పడ్డారు. కుమ్మరిపల్లె మోడల్ స్కూల్ ప్రక్కన దారి వెల్గటూర్ఉన్నతపాఠశాలవెళ్లేదారి,మార్కండేయఆలయానికి వెళ్లే దారి, జగదేవుపేటవెళ్లే రహదారి,పైడిపల్లి,గొడిషెలపేట మధ్య బ్రిడ్జి వరదనీటిలో మునిగి రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు.మంగళవారం రాత్రి ప్రారంభమైనవర్షం బుధవారం కూడా ఎడతేరిపి లేకుండా కురుస్తుండగా వరదలు పెరిగే అవకాశం ఉండడం తో స్థానిక అధికారులు గోదావరి పరివాహక ప్రాంతాలు,మండల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.







మణి సాక్షి
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
MANISAKSHI
తెలుగు దినపత్రిక

తరుణి కళానిలయం డ్యాన్స్ అకాడమీ విద్యార్థినుల నృత్య ప్రదర్శనకు ఘన ప్రశంసలు

గురువు కె. తరుణి శిక్షణలో మెస్మరైజ్ చేసిన శిష్యులు...

ప్రేక్షకులను అలరించిన అద్భుత నృత్య విన్యాసాలు....

హైదరాబాద్, (మణి సాక్షి) న్యూస్ జూలై 30:

సాంస్కృతిక కళలకు చిరునామాగా నిలుస్తున్న తరుణి కళానిలయం డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో గురువు కె. తరుణి శిక్షణలో తీర్చిదిద్దిన విద్యార్థినులు తమ అద్భుత నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. కళాత్మక అభినయం, హావభావాలు, లయబద్ధమైన అడుగులు, సంప్రదాయ నృత్య సౌందర్యాన్ని అద్భుతంగా ఆవిష్కరించి సభలోని ప్రతి ఒక్కరి ప్రశంసలు అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థినులు కె. జయని, ఎస్. నేహా శ్రీ, నక్షత్ర వర్మ, టి. నందిక అందించిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి నృత్యాంశంలో వారి ప్రతిభ, సాధన, వేదికపై చూపిన ఆత్మవిశ్వాసం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. వారి ప్రదర్శన ముగిసిన అనంతరం సభ మొత్తం చప్పట్లతో మార్మోగింది.

ఈ విజయానికి గురువు కె. తరుణి అందిస్తున్న క్రమశిక్షణతో కూడిన శిక్షణే కారణమని పలువురు కళాభిమానులు ప్రశంసించారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి, నృత్యంలోని ప్రతి అంశాన్ని నిశితంగా బోధిస్తూ వారిని ఉత్తమ కళాకారులుగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు.

ప్రస్తుతం తరుణి కళానిలయం డ్యాన్స్ అకాడమీలో 40 మందికి పైగా విద్యార్థులకు శాస్త్రీయ సాంప్రదాయ నృత్యాలలో కె. తరుణి శిక్షణ అందిస్తున్నారు. నృత్యకళ పట్ల అభిరుచి కలిగిన చిన్నారుల్లో కళాప్రతిభను వెలికితీస్తూ, వేదికపై ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లడంలో ఆమె విశేష కృషి చేస్తున్నారు.

ఈ సందర్భంగా పలువురు కళా ప్రముఖులు మాట్లాడుతూ, తరుణి కళానిలయం డ్యాన్స్ అకాడమీ భవిష్యత్తులో మరెన్నో ప్రతిభావంతులైన నర్తకులను సమాజానికి అందించాలని ఆకాంక్షించారు. గురువు కె. తరుణి అంకితభావం, శిష్యుల నిరంతర సాధన కలిసివచ్చి ఈ ప్రదర్శనను చిరస్మరణీయంగా నిలిపాయని అభినందించారు.తరుణి కళానిలయం డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఇలాంటి మరెన్నో కళా కార్యక్రమాలు నిర్వహిస్తూ భారతీయ సాంప్రదాయ నృత్య వైభవాన్ని భావితరాలకు చేరవేయాలని నిర్వాహకులు తెలిపారు. గురువు--శిష్యుల అద్భుత సమన్వయంతో సాగిన ఈ నృత్య ప్రదర్శన సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై చెరగని ముద్ర వేసింది.



భట్టుపల్లిలో ప్రభుత్వ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి...

హనుమకొండ, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి:- రాజేంద్రప్రసాద్. జూలై 30:

కాజీపేట మండలం భట్టుపల్లి గ్రామ పరిధిలో గతంలో స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికులకు కేటాయించిన ప్రభుత్వ భూమిని బుధవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత భూమికి సంబంధించిన పూర్తి వివరాలను తహసీల్దార్ రాజును అడిగి తెలుసుకున్నారు. భూమి కేటాయింపుకు సంబంధించిన రికార్డులు, మ్యాపులను పరిశీలించి, వాటిలో నమోదైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం సంబంధిత అధికారులతో కలిసి భూమి హద్దులను ప్రత్యక్షంగా పరిశీలించారు. భూమి ఎక్కడి నుంచి ఎక్కడి వరకు విస్తరించి ఉందనే అంశంపై స్పష్టత పొందుతూ, భూ రికార్డులు, క్షేత్రస్థాయి పరిస్థితులు ఒకే విధంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ భూముల రక్షణ, వాటి వివరాలపై స్పష్టత అత్యంత ముఖ్యమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.ప్రభుత్వ భూముల రక్షణ, వాటి సక్రమ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.ఈ పరిశీలనలో సర్వేయర్ స్టాలిన్, ఆర్ఐ కృష్ణ, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




100 ఫీట్ల రోడ్డులోని అమరావతి నగర్, టీవీ టవర్ కాలనీ, గోపాల్‌పూర్ ఊర చెరువు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్...

హనుమకొండ, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి:- రాజేంద్రప్రసాద్, జూలై 30:

హనుమకొండ 100 ఫీట్ల రోడ్డులోని అమరావతి నగర్, టీవీ టవర్ కాలనీ (ఎస్పీఆర్ పాఠశాల సమీపం) వద్ద ఉన్న ప్రధాన నాలాలను బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఇరిగేషన్ అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షం కురుస్తున్నప్పటికీ టీవీ టవర్ కాలనీలో అధికారులతో కలిసి కాలినడకన వెళ్లి నాలాల పరిస్థితిని పరిశీలించి, నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

అనంతరం గోపాల్‌పూర్ ఊర చెరువు వద్ద చేపట్టిన పూడికతీత పనులను, చెరువు కట్ట (బండ్) పరిస్థితిని పరిశీలించి, వర్షపు నీరు సాఫీగా ప్రవహించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నాలాల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోకుండా నిరంతరం శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి, నాలాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వర్షాకాలంలో నీటి నిల్వలు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ పరిశీలనలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, ఇరిగేషన్ డీఈ కిరణ్ కుమార్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, డీఈ సారంగం, ఏఈ అనిల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





గ్రామాల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.....

పెగడపల్లి, (మణి సాక్షి) న్యూస్ జూలై 30:

గ్రామాల సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి గ్రామంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఎగడపల్లి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం గ్రామ సర్పంచులు, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన గ్రామ, మండల అభివృద్ధి కార్యక్రమాల సమీక్షా సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామ పంచాయతీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్పంచులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు.

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణమే పరిష్కరించాలని, అభివృద్ధి పనులను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు.

గ్రామాల అభివృద్ధిలో అధికారులు బాధ్యతతో పనిచేయాలి. సమీక్ష సమావేశంలో.

- రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్....

వెల్గటూర్,(మణి సాక్షి,) న్యూస్ జులై 30.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వప్రధానలక్ష్యమని,అధికారులు గ్రామాల్లో సమస్యలను పరిష్క రించేదిశగా బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ఆదేశించారు.బుధవారం నిర్వహించిన వెల్గటూర్ మండల అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన తాగునీటి, పారిశు ద్ధ్యం,రహదారులు,విద్య, వైద్యం,వ్యవసాయ,విద్యుత్తు, తదితర అభివృద్ధిపనులపై మండల అధికారులు,సర్పంచులతో మంత్రి సమీక్షించారు.తాగునీటి సమస్యలు న్న గ్రామాల్లో ప్రభుత్వం అవసరమైన నిధులు మంజూరు చేస్తుందని, వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు సోకే ప్రమాదం ఉన్నందున ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది తగు చర్యలు చేపట్టాలనితెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని రైతులు వరిపంటలవైపు వెళ్ళవద్దని రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావంతో వర్షాలు పడకుంటే పంటలు నష్టపోయే పరిస్థితి ఉందని ఆరుతడి పంటలుమాత్రమే వేసుకుం టే మంచిదని మంత్రి రైతులకు సూచించారు.సమస్యలపరిష్కారంలో అధికారులునిర్లక్ష్యంచేయకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటించాలని కోరారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియను వందశాతం పూర్తి చేసిన బిఎల్ఓలను మంత్రి సన్మానించారు.మండల ప్రత్యేక అధికారిఅధ్యక్షతనజరిగినఈసమావేశంలో ఎంపీడీఓ వెంకటప్రసాద్, తహశీల్దార్ శేఖర్, మండల స్థాయి అధికారులు,గ్రామసర్పంచులు, గ్రామీణఅధికారులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.







